ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 08.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో రోడ్డు, రవాణా మౌలిక సదుపాయాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలకి చేరుకుంటున్నాయని కేంద్ర రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు బీహార్‌లో సీతామర్హి జిల్లాలో పర్యటిస్తారు.
3. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.
4. హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది.

------------------

**GADKARI - ICEMA**

దేశంలో రోడ్డు, రవాణా మౌలిక సదుపాయాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలకి చేరుకుంటున్నాయని రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన భారత నిర్మాణ పరికరాల తయారీదారుల సంఘం ICEMA 75వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ గడ్కరీ.. జపాన్‌ను అధిగమించి భారత్ ఇప్పుడు ప్రపంచంలో నిర్మాణ పరికరాల పరిశ్రమలో మూడవ స్థానాన్ని సంపాదించిందని అన్నారు. రోడ్డు నిర్మాణం గురించి చెబుతూ.. ప్రభుత్వం నాణ్యత విషయంలో రాజీపడదని పేర్కొన్నారు. దేశంలో రోడ్డు, రవాణా మౌలిక సదుపాయాలలో ప్రపంచ స్థాయి భద్రతా చర్యలు, నాణ్యతను పాటించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. పరిశ్రమ సంస్థలతో మాట్లాడుతూ, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని, నిర్మాణ కార్యకలాపాలలో పర్యావరణ అనుకూల మార్గాలు అనుసరించాలని మంత్రి కోరారు.

రోడ్డు ప్రమాదాల కారణంగా మరణాల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతున్నందున, పౌరులకు రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవడంపై అవగాహన పెంచాలని సంబంధిత శాఖలను కోరారు.

**NSD**

------------------

**BIHAR - AMIT SHAH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు బీహార్‌లో సీతామర్హి జిల్లాలో పర్యటిస్తారు. జిల్లాలోని పునౌరా ధామ్‌లో సీతాదేవి ఆలయ నిర్మాణానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ భూమి పూజ చేస్తారు. ఆలయం దాని చుట్టుపక్కల సముదాయానికి 883 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. అయోధ్యలోని రాముడి ఆలయ నమూనాలో కొత్త ఆలయ నిర్మాణం కోసం బీహార్ ప్రభుత్వం 50 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. మొత్తం ఆలయ నిర్వహణ కోసం, రాముడి అయోధ్య ఆలయ ట్రస్ట్ మాదిరిగ శ్రీ జానకి జన్మభూమి పునౌరా ధామ్ మందిర్ న్యాస్ సమితి అనే ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. సీతామర్హి నుండి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సీతామర్హి-న్యూఢిల్లీ అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలును కూడా కేంద్ర హోంమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు. ఇది బీహార్‌లోని అనేక ముఖ్యమైన ప్రదేశాల ద్వారా న్యూఢిల్లీ, సీతామర్హి మధ్య ప్రత్యక్ష రైలు మార్గాలను అనుసంధానం చేస్తుంది. అయోధ్య, కాశీ, జనక్‌పూర్, దక్షిణ భారతదేశంతో సహా దేశవ్యాప్తంగా ఉన్న సాధువులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దీంతో సీతామర్హి, జనక్‌పూర్ మిథిలాంచల్ ప్రాంతంలో వేడుక వాతావరణం నెలకొంది. భూమి పూజ కోసం, 21 తీర్థయాత్రల నుండి మట్టిని, 31 నదుల నుండి నీటిని తీసుకువచ్చారు. పాట్నాలోని మహావీర్ ఆలయంలో తయారుచేసిన లడ్డూలను కూడా పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి ప్రసంగిస్తారు.

**NSD**

------------------

**EC-RAHUL GANDHI**

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని సోషల్ మీడియా ఫ్యాక్ట్ చెక్‌లో పేర్కొంది. రాహుల్ గాంధీ తాను చెప్పేది నిజమని నమ్మితే, ఎన్నికల నియమం ప్రకారం ఆయన ఎన్నికల ప్రమాణ పత్రంపై సంతకం చేయాలని కోరింది. అలా కాని పక్షంలో ప్రజలను తప్పుదారి పట్టించడం మానేయాలని కమిషన్ పేర్కొంది.

**NSD**

**------------------**

**BJP- RAHUL**

ఎన్నికల నిర్వహణలో - ఎన్నికల కమిషన్ సమగ్రతను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బిజెపి తీవ్రంగా మండిపడింది. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ సంస్థలపై రాహుల్ గాంధీ ఆరోపణలు చేయడం ఇది మొదటిసారి కాదని, గతంలో కూడా ఆయన వాటిని విమర్శించారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ గానీ, ఆ పార్టీ నాయకులు గానీ కమిషన్ సమగ్రత గురించి ప్రశ్నించరని అన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకున్నప్పుడు, విజయోత్సవాలు జరుపుకుందని అన్నారు.

**Byte- Sambit Patra**

**NSD**

**------------------**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**--------------------------**

**PM-BRAZIL**

భారత్-బ్రెజిల్ దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికి మరింత కృషి చేయడానిక అంగీకరించాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలాడ సిల్వా తో ఫోన్ లో సంభాషించారు. వాణిజ్యం, సాంకేతికత, ఇంధనం, రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, ప్రజల మధ్య సంబంధాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇరువురు నాయకులు అంగీకరించారని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు. గత నెలలో బ్రెజిల్ పర్యటనను ప్రధాన మంత్రి మోదీ గుర్తు చేసుకున్నారు.

**NSD**

------------------

**NDA VP MEETING**

ఎన్డీఏ కూటమి తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాజ్యసభలో సభా నాయకుడు జె పి నడ్డాకు అధికారం ఇచ్చింది. నిన్న పార్లమెంట్ కాంప్లెక్స్ లో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సభాపక్ష నేతల సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ దాఖలు తేదీ ఈ నెల 21 వరకు ఉంటుందని, పోలింగ్ సెప్టెంబర్ 9న జరుగుతుందని, కౌంటింగ్ కూడా అదే రోజున జరగుతుందని కిరణ్ రిజీజు చెప్పారు.

**SB KIRAN RIJIJU**

**NSD**

------------------

**IMD-WEATHER**

హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని

ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అస్సాం, మేఘాలయ, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో కూడా ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ హిమాలయ ప్రాంతం కొన్ని ప్రదేశాలలో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి  ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

-------------------

**MDoNER-ASSAM ROAD**

అస్సాంలోని మంగోల్డోయ్ - మజికుచి రహదారి నిర్మాణానికి ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. 15 కిలోమీటర్ల పొడవు, దాదాపు 45.31 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టును ఈశాన్య ప్రత్యేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం కింద అమలు చేస్తారు. ఈ ప్రాజెక్టు దరంగ్, ఉదల్గురి జిల్లాల మధ్య ప్రత్యక్ష అనుసంధానం కల్పిస్తుంది. తద్వారా మంగళ్‌డోయ్, భేర్గావ్ మధ్య దూరం 7.2 కిలోమీటర్లు తగ్గుతుందని ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

**NSD**

-------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం  12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------------------

**BIHAR - AMIT SHAH**

Union Home Minister Amit Shah and Bihar Chief Minister Nitish Kumar will today inaugurate the construction work of a grand temple dedicated to Goddess Sita at Punaura Dham in Sitamarhi district of Bihar. The foundation stone laying ceremony and Bhoomi Pujan for the grand temple

will take place this afternoon amidst chanting of Vedic mantras. On this occasion, the Union Home Minister will also address a public gathering. The foundation stone will be laid under the supervision of scholars and purohits from Banaras and Mithila. An estimated 883 crore rupees will be spent on the temple and its surrounding complex. The Bihar government has decided to acquire 50 acres of land for the construction of the new temple, modeled on the Lord Ram Temple in Ayodhya. For the management of the entire temple, a trust named Shri Janaki Janmabhoomi Punaura Dham Mandir Nyas Samiti has been formed, like the Lord Ram Ayodhya temple trust. The Union Home Minister will also flag off Sitamarhi-New Delhi Amrit Bharat Express train via video conferencing from Sitamarhi. This will provide a direct rail link between New Delhi and Sitamarhi via several important places of Bihar. Saints and seers from across the country including from Ayodhya, Kashi, Janakpur, and South India have arrived to participate in today’s event. There is an atmosphere of excitement and celebration in Sitamarhi, Janakpur, and the entire Mithilanchal region. The Punaura Dham temple has been beautifully decorated with flowers. For the Bhoomi Pujan, soil from 21 pilgrimage sites and water from 31 rivers have been brought. Laddoos prepared at the Mahavir Temple in Patna will also be distributed.

**GADKARI - ICEMA**

Minister of Road Transport and Highways Nitin Gadkari has highlighted that Road and Transport infrastructure are becoming world-class-level in the country, resulting in reducing travel time and saving the environment. Mr. Gadkari made this remark while addressing the 75th annual session of the Indian Construction Equipment Manufacturers’ Association (ICEMA) held in New Delhi. He said that India now secured third position, in the construction equipment industry in the world, overtaking Japan. Pointing out the Road construction's quality, Mr. Gadkari stated that the government will not compromise with quality and strict action will be taken against contractors. He added that the government is focusing on maintaining world class safety measures and quality in the Road and Transport Infrastructure in the country.

Addressing Industry bodies, the Minister urged for reducing the consumption of diesel, and adopt alternatives of environment polluting components in construction activities. He also made the attention of

Industry bodies, on the importance of exercising road safety measures for the citizens, as the number of fatalities caused due to road accidents is rising every year.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Himachal Pradesh, Jharkhand, Uttar Pradesh, Uttarakhand and West Bengal tomorrow. According to IMD, Arunachal Pradesh is likely to experience extremely heavy rainfall in isolated pockets. the weather agency has said that Assam, Meghalaya, Bihar, Nagaland, Manipur, Mizoram and Tripura will also witness heavy rainfall tomorrow.

The weatherman has also predicted that the Western Himalayan region and some places over the plains will experience Light and moderate rainfall with thunderstorms.

**PM-BRAZIL**

Prime Minister Narendra Modi received a call from Brazilian President Luiz Inácio Lula da Silva yesterday. In a statement, Prime Minister's Office informed that during their telephonic conversation, the two leaders agreed to to enhance cooperation in trade, technology, energy, defence, agriculture, health and people-to-people ties. They also exchanged views on regional and global issues of mutual interest. Prime Minister Modi further recalled his visit to Brazil last month. The PMO said, the two leaders also reiterated their commitment to take India-Brazil Strategic Partnership to new heights.

**EC-RAHUL GANDHI**

The Election Commission has rebutted the claims made by Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi wherein he alleged manipulation in the voter list. In a social media fact Check, Election Commission termed these allegation as misleading saying that if Mr Gandhi believes what he is saying is true, then he should sign the Declaration/Oath as per the Elections rule. The commission also said that if Leader of Opposition does not believe in what he is saying, then he should stop arriving at absurd conclusions and misleading the citizens of the country.

**BJP- RAHUL**

The BJP has hit out at Congress leader and Leader of the Opposition Rahul Gandhi for questioning the integrity of Election Commission in conducting elections. Addressing media in New Delhi, BJP Spokesperson Sambit Patra said that it was not for the first time that Mr Gandhi has made accusations against Constitutional bodies but he has also targeted them earlier also. Mr Patra said that Congress leaders and Mr Gandhi do not raise question about the integrity of the Commission in those States where the Congress won elections. He said, in the last Lok Sabha elections, when Congress secured 99 seats, it celebrated the results as a victory. Mr Patra asked, if the Election Commission is compromised then why the Congress celebrated those results. He said, this shows Congress' apparent selective outrage. **( Byte- Sambit Patra )**

**NDA VP MEETING**

NDA has authorised Prime Minister Narendra Modi and leader of the house in Rajya Sabha J P Nadda to select the alliance's Vice President candidate. Addressing the media, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the decision was taken unanimously during the NDA Parliamentary party floor leaders meeting held in the Parliament Complex today. He said the meeting was chaired by Defence Minister Rajnath Singh. Mr Rijiju said, the decision taken by the Prime Minister will be accepted by all the NDA parties. He said, the date for the filing of nomination for the election of the Vice-President will be till 21st of this month. The Minister said, the polling will be held on 9th September and counting will also be on the same day.

**(Byte - Kiren Rijiju)**

**MDoNER-ASSAM ROAD**

The Ministry of Development of North Eastern Region has approved the construction of Mangoldoi- Mazikuchi road in Assam. Having a length of fifteen kilometres and costing approximately 45.31 crore rupees, the project will be implemented under the North East Special Infrastructure Development Scheme. The Ministry of Development of North Eastern Region in a statement informed that the project will serve as a direct link between the Darrang and Udalguri District thereby reducing the distance between Mangaldoi and Bhergaon by 7.2 kilometers.